ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

యు.అ. ప. భా.సాం. - భాషా సాంస్కృతిక శాఖ - ది. 18.03.2018న విళంబి నామ సంవత్సర ఉగాది ఉత్సవాల నిర్వహణ గురించి రూ. 5,00,00,000/-లు మంజూరు - పరిపాలన ఉతర్వులు జారీ.

యువజనాభ్యుదయము, పర్యాటక మరియు భాషా సాంస్కృతిక శాఖ

జీ.ఓ. ఆర్.టి. సంఖ్య. 102 తేది : **14.03.2018**

క్రింది వాటిని పరిశీలించండి.

ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక సమితి వారి లేఖ. సంఖ్య. ఎ2/147/2018, తేది. 30.01.2018.

--***--

ఉతర్వులు:

ప్రభుత్వం ది. 18.03.2018న రాష్ట్ర స్థాయిలో 'విళంబి' నామ సంవత్సర ఉగాది ఉత్సవాలు జరుపుటకై నిశ్చయించింది. ఈ సందర్భంగా దిగువ తెలిపిన కార్యక్రమములను ది.18.03.2018న రాష్ట్ర స్థాయిలోనూ, జిల్లాలలోను, ఎ. పి. భవన్ లోను జరుగును.

1. పంచాంగ శ్రవణం 2. ప్రఖ్యాత కవులకు సన్మానం, ౩. వివిధ రంగాల ప్రముఖులకు సత్కారం , 4. కవి సమ్మేళనం. సాంస్కృతిక కార్యక్రమాలు, 5. గౌ. ముఖ్యమంత్రి గారి, మరియు గౌరవ మంత్రివర్యుల సందేశం.

2. ప్రతి సంవత్సరం ఉగాది పండుగను రాష్ట్ర ఉత్సవంగా నిర్వహిస్తూ, పంచాంగ శ్రవణం, ప్రఖ్యాత కవులకు సన్మానం, వివిధ రంగాల ప్రముఖులకు ఉగాది పురస్కారాలు గౌ. ముఖ్యమంత్రి వర్యుల చేతుల మీదుగా ప్రదానం చేయడం జరుగుతుంది. దేవాదాయ ధర్మాదాయ శాఖ మరియు వ్యవసాయ శాఖ కూడా ఈ వేడుకలలో పాలు పంచుకుంటాయి.

3. భాషా సాంస్కృతిక శాఖ ది. 18.03.2018న వచ్చు విళంబి నామ సంవత్సర ఉగాది ఉత్సవాలను రాష్ట్ర స్థాయిలోనూ, జిల్లాలలోను, ఎ. పి. భవన్ లోను నిర్వహించుటకై ముఖ్య కార్యనిర్వహణ అధికారి, సాంస్కృతిక శాఖ, విజయవాడ వారు ప్రతిపాదించిన రూ. 5,00,00,000/- (రూపాయలు ఐదు కోట్లు మాత్రమే) మంజూరు చేస్తూ పరిపాలన ఉతర్వులు జారీ చేయడమైనది.

1. రాష్ట్ర స్థాయి ఉత్సవాల నిర్వహణ	100.00 లక్షలు
2. ఒక్కొక్క జిల్లాకు 25.00 లక్షలు చొప్పున 13 జిల్లాలకు	325.00 లక్షలు
౩. హంస పురస్కారాలకు, ఉగాది పురస్కారాలకు, ఆహ్వాన పత్రికలూ, హంస ప్రతిమలు మరియు శాలువాలు మొదలైనవి	68.50 లక్షలు
4. రాష్ట్రేతర ప్రాంతాలులో తెలుగు సంఘాలకు	3.00 లక్షలు
5. ఎ.పి. భవన్, న్యూ ఢిల్లీ	2.50 లక్షలు
6. ఎ. పి సచివాలయ సాంస్కృతిక సంఘం,	1.00 లక్షలు
	500.00 లక్షలు

4. ముఖ్య కార్యనిర్వహణ అధికారి, సాంస్కృతిక శాఖ వారు, విజయవాడ వారికి పైన మంజూరు చేయబడిన రూ. 5.00 కోట్లను దిగువ తెలిపిన ఖాతా నుండి వినియోగించుకొనుటకు పరిపాలన ఉతర్వులు జారీ చేయడమైనది.

"2205 కళలు, సంస్కృతి- ఎం. హెచ్. 102 - కళలు సంస్కృతి అభివృద్ధి - ఎస్. హెచ్ (06) కల్చర్ కమిషన్ 310 - సహాయక గ్రాంట్ - 312 - యితర సహాయక గ్రాంట్లు "

5. రాష్ట్రస్థాయిలో ఉగాది ఉత్సవాన్ని కృష్ణా జిల్లా కలక్టరు మరియు ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక సమితి సమన్వయముతో నిర్వహించవలెనని ఆదేశించటమైనది.

6. అన్ని జిల్లాల కలక్టర్లు ఉగాది ఉత్సవాలను రాష్ట్ర స్థాయిలోనూ, జిల్లాలలోను, మండల స్థాయిలులోను నిర్వహించవలసి యున్నది. అన్ని జిల్లాల కలక్టర్లు జిల్లాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ శాఖలను మరియు అన్నివర్గాలను ఉగాది ఉత్సవాలలో పాల్గొనేటట్లు చెయ్యవలెను.

7. ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక సమితి, విజయవాడ వారిని తదనుగుణంగా చర్యలను తీసుకోవలసినదిగా ఆదేశించటమైనది.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉతర్వులు మేరకు వారి పేరుమీదుగా జారీ చేయడమైనది)

ముకేష్ కుమార్ మీనా

ప్రభుత్వ కార్యదర్శి

ముఖ్య కార్యనిర్వహణ అధికారి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత
మరియు సాంస్కృతిక సమితి, విజయవాడ
అన్ని జిల్లాల కలక్టర్లుకు
రెసిడెంట్ కమీషనర్, ఏ.పి. భవనం న్యూ ఢిల్లీ
కార్యదర్శి, ఏ.పి సచివాలయ సాంస్కృతిక సంఘం వారికి
పే అండ్ అకౌంట్స్ ఆఫీస్, విజయవాడ
జిల్లా ట్రెజరీ ఆఫీస్, విజయవాడ
అకౌంటెంట్ జనరల్, హైదరాబాదు
భాషా సాంస్కృతిక శాఖ మంత్రివర్యుల వారి వ్యక్తిగత కార్యదర్శికి
ఆర్థికశాఖ (బి.జి.111)
ఆర్థికశాఖ (expr.gad)
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శివారి వ్యక్తిగత కార్యదర్శికి
ప్రభుత్వ కార్యదర్శివారి (ప & సాం) వ్యక్తిగత కార్యదర్శికి

//ఉతర్వుల మేరకు జారీ చేయడమైనది //

విభాగాధికారిణి